

# అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 28 మే 2024 పేజీలు : 04


# వైభవంగా సూర్యప్రభ, ఐరావత వాహనోత్సవాలు

**-ఉత్సవాలకు హాజరైన వేలాది మంది భక్తులు**



సూర్యప్రభ వాహనోత్సవం దృశ్యం




**ఉరవకొండ, మే 27 ప్రభాతవార్త**

పెన్నహోబిళం శ్రీ లక్ష్మినరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం బహుళ చవితి సోమవారం ఉదయం సూర్యప్రభ, సాయంత్రం ఐరావత వాహనోత్సవాలు అంగరంగ వైభవంగా, నేత్రపర్వంగా జరిగాయి. ఉదయం సుప్రభాతం, మహాభిషేకం, అలంకరణ, బలిహరణ, అర్చన, ఉత్సవ నిత్యహోమం, మంగళహారతి కార్యక్రమాల అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన శ్రీదేవి, భూదేవి సమేతుడైన నృసింహస్వామివారి ఉత్సవమూర్తులను మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఊరేగించి సూర్యప్రభ, ఐరావత వాహనాలపై కొలువుదీర్చి వైభవంగా ఉత్సవాన్ని జరిపారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, అర్చకులు ఎ.ఎన్. ద్వారకనాధాచార్యులు, బాలాజీ చార్, గుండురావు, సత్యనారాయణస్వామి, ఉత్సవాల ఉభయ దాతలు, ఆలయ సిబ్బంది వందలాదిగా భక్తులు హాజరయ్యారు.






# కౌంటింగ్‌పైనే వంద శాతం ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- పనులన్నీ వేగవంతం చేయాలి**

**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వినోద్‌కుమార్**





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, మే 27 ప్రభాతవార్త**

సాధారణ ఎన్నికల కౌంటింగ్‌పై ప్రతి ఒక్కరూ వంద శాతం ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సాధారణ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లు, తదితర అంశాలపై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్‌ను సజావుగా నిర్వహించడం జరిగిందని, కౌంటింగ్ ప్రక్రియను కూడా ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. కౌంటింగ్ కోసం పనులు మొదలు పెట్టాలన్నారు. కౌంటింగ్ కేంద్రం రిటర్నింగ్ అధికారుల నియంత్రణలో వుండాలని, కౌంటింగ్‌ను సజావుగా నిర్వహిస్తామనే నమ్మకం ప్రతి ఒక్కరికి వుండాలన్నారు. కౌంటింగ్ పర్సనల్ 2వ ర్యాండమైజేషన్ ప్రక్రియను జూన్ 2వతేదీ నిర్వహించాలని, వారందరికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఫిర్యాదులు వున్న ఉద్యోగులను కౌంటింగ్ డ్యూటీకి వేయరాదని ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ప్రణాళిక ప్రకారం బ్యారికేడింగ్ ఏర్పాటు వుండాలన్నారు. కౌంటింగ్‌కు సంబంధించి అభ్యర్థికి, ఏజెంట్‌కు కౌంటింగ్ తేదీ, సమయం తెలియచేయాలన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు మీడియా సెంటర్‌ను, టీంలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి కౌంటింగ్ కేంద్రంలో హైస్పీడ్ ఇంటర్నెట్ వుండాలని, బిఎస్ఎన్ఎల్, ఏపి ఫైబర్ నెట్ కనెక్షన్లు సిద్ధంగా వుండాలన్నారు. కౌంటింగ్ కోసం వచ్చే అధికారుల కోసం టీ, కాఫీ, స్నాక్స్ ఇవ్వడానికి అదే భవనంలో ఒక గది ఏర్పాటు చేయాలని, ప్రతి బ్లాక్‌లోను రిప్రెష్మెంట్ రూమ్, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రిజర్వ్ స్టాఫ్‌ను కూడా ఒక గదిలో కూర్చోబెట్టాలన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఉదయం 6 నుండి 7.30 గంటల వరకు బ్రేక్‌ఫాస్ట్ అందించాలని 10 రౌండ్ల అనంతరం అధికారులకు స్నాక్స్ ఇవ్వాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్ల కోసం బయట కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఏజెంట్లు ముందుగానే జూన్ 2వతేదీన కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ఐడి కార్డులను అందివ్వాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలకు వంద మీటర్ల దూరంలో టెంట్లు ఏర్పాటు చేయాలని, అక్కడ సెల్‌ఫోన్లు ట్రంకు పెట్టల్లో భద్రపరుచుకోవాలన్నారు. ఏజెంట్ల కోసం ప్రత్యేకంగా రిలాక్స్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రంలో అభ్యర్థులందరికి కుర్చీలు ఏర్పాటు

మిగతా 3లో...

# గొడవలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

**-కౌంటింగ్‌కు సర్వం సిద్ధం -పోలీసు ఆంక్షలను ప్రతి ఒక్కరూ పాటించాలి -జిల్లా ఎన్నికలఅధికారి కలెక్టర్ పి.అరుణ్‌బాబు**




మినీ కాన్ఫరెన్స్ హాలు నందు మట్లాడుతున్న జిల్లాఎన్నికల అధికారి పి.అరుణ్‌బాబు, జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

**శ్రీసత్యసాయిజిల్లా, మే 27, ప్రభాతవార్త ప్రతినిధి:**

వచ్చే నెల జూన్ 4వ తేదిన ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా గొడవలకు పాల్పడితే ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని శ్రీసత్యసాయి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా ఎస్.పి. ఎస్.వి.మాధవ రెడ్డిలు హెచ్చరించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు శ్రీతస్యసాయి జిఆల్లలోని హిందూపురం పార్లమెంట్, 6 నియోజవర్గాలలో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, వారి ఏజెంట్లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 13న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని, జిల్లాలో ఎన్నడూ లేని విధంగా 84% పోలింగ్ నమోదు అయ్యిందన్నారు. జిల్లాలో 1852 పోలింగ్ కేంద్రాలు, మొత్తం 16,56,775 మంది ఓటర్లు ఉండగా, ఇందులో 14,03250 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, అలాగే ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ ద్వారా 17,584ఓట్లు వేశారని, 12 డి ద్వారా 2507 మంది, మొత్తం 20091 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారాతమ ఓటు హక్కు వినియోగించుకకున్నతెలిపారు. జూన్4వ తేదిన ఉదయం 08:00 గంటలకే కౌంటింగ్ మొదలవుతుందన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ వీలైనంత త్వరగా ఎన్నికల ఫలితాలను ప్రకటించేందుకు ముందస్తు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. మొదట పోస్టల్ బ్యాలెట్ లెకి ్కంపు అనంతరం, 6 నియోజకవర్గాల కౌంటింగ్ హాళ్ళలో 14 ఈవిఎం టేబుళ్లను 14 పోస్టల్ బ్యాలెట్‌టేబుళ్ళను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతా కూడా సాధారణ ఎన్నికల పరిశీలకులు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల సమక్షంలో జరుగుతుందని, కౌటింగ రోజు ఉదయం 07:00 గంటలలోపు ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని, కౌటింగ్ హాలు నందు అభ్యర్థి లేదా కౌంటింగ్ ఏజెంట్‌కు మాత్రమే అనుమతి ఉంటుందని, సర్పంచ్, మేయర్, ఇతర కార్పోరేషన్ ఛైర్మన్‌లు, స్థానిక సంస్థల మెంబర్లు తదతరులకు ఎలాంటి అనుమతి ఉండదని, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ప్రాంతంలోనే ఎన్నికల కమీషన్ నియమనిబంధనల మేరకు అనుమతులు ఉంటాయని కలెక్టర్‌తెలిపారు. హిందూపురం మండలం మాలుగూరు గ్రామ సమీపంలో ఉన్న బిట్ ఇంజనీరింగ్ కళాశాలలోహిందూపురం, పెనుకొండ, మడకశిర కదిరి, లేపాక్షి మండలం నాయనపల్లి క్రాస్, చోళసముద్రం వద్ద ఉన్న డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పుట్టపర్తి, ధర్మవరం, నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుందన్నారు.

**సిసి కెమెరాలు, డ్రోన్‌ల ద్వారా అల్లర్లలో పాల్గొనవారిని గుర్తిస్తాం**

**-జిల్లా ఎస్.పి.ఎస్.వి.మాధవ రెడ్డి**

ఎన్నికల ఫలితాలు వెలువరిచే కౌంటింగ్ నేపథ్యంలో జిల్లాలో 144వ సెక్షన్, 30పోలీస యాక్ట అమలులో ఉంటుందని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి తెలియజేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పక్కాగా ప్రణాళికా బంధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కౌటింగ్ జరిగే ప్రాంతానికి నాయకులు, కార్యకర్తలు ఎవరూ రాకూడదని, ముఖ్యంగా బాణా సంచా కాల్చడం, విజయోత్సవ ర్యాలీలు, డిజెలు ఏర్పాటు చేయరాదని, బాటిళ్ళల్లో పెట్రోల్, డిజెలునిషేధించామన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటలములు సాధారణమని, అల్లర్లు, గొడవలకు వెళ్ళి తమ జీవితాలను పాడు చేసుకోవద్దని, ముఖ్యంగా యువత ఇటువంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎస్‌పి విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అల్లర్లకు పాల్పడితే వారిని సిసి టివి కెమెరాలు, డ్రోన్‌ల ద్వారా అల్లర్లలో పాల్గొనే వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు మోదు చేయం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ

మిగతా 3లో...

# మద్యం మత్తు...యువత చిత్తు..!

**- మందు పార్టీలకు యువత బా'నిషా'..! - రాజకీయావసరాలకు యువతే అస్త్రాలు**



రాజకీయావసరాలకు బలవుతున్న యువత

**తాడిపత్రి, మే27,ప్రభాతవార్త**

*తిన్నామా..పడుకున్నామా..తెల్లారిందా..అనే భావనతో ఉంటే బావిలోని కప్పకు బయట ఉన్న మనిషికి పెద్దగా తేడా ఉండదంటారు. మనం, మన ప్రాంతమంటూ కాసింత సామాజిక స్పృహ ఉన్నా ఒకింత మేలు జరుగుతుంది. ఇలాంటి ఆలోచన వృద్ధాప్యంలో ఉంటే పరిమిత ప్రయోజనమైనా కలుగుతుంది. అదే పిల్లలు, యువతలో కలిగితే నవ సమాజం రూపుదిద్దుకుంటుంది.*

యువతే ఈ దేశానికి పట్టుగొమ్మలు, యువత భాగస్వామ్యమే దేశానికి బలమని పెద్దల సూక్తి. ఎందరో సినీ ప్రముఖులు, నాయకులు, వ్యాపారవేత్తలు పదో తరగతి, ఇంటర్ తప్పినా తమ సామర్థ్యంపై నమ్మకంతో జీవితాల్లో గెలిచారు. ఇదంతా నాణానికి ఒకవైపు అయితే అదే నాణానికి మరో వైపు కొందరు యువత మద్యం మత్తుకు బానిసలై తమ భవిష్యత్తును చిత్తు చేసుకుంటున్నారు. అది తాడిపత్రి ప్రాంతంలో ఇటీవల ఆందోళన కలిగించే స్థాయిలో ఉండటం గమనార్హం.

**రాజకీయావసరాలకు యువతే అస్త్రాలు..!**

ఎన్నికల సమయంలోనే గాక ఏ అవసరం వచ్చినా రాజకీయ నాయకులకు యువతే అస్త్రాలుగా మారుతున్నారు. బైకులు వేసుకొని రోడ్లపై తిరుగుతూ రాజకీయ పార్టీలకు మద్దతుగా ర్యాలీలు చేస్తున్నారు. ఎన్నికల ప్రచారాల్లో, పంపకాల్లోనూ ప్రధాన భూమిక పోషిస్తున్నారు. ఎక్కడ చూసినా ఒళ్లు తెలియకుండా ఉత్సాహంతో ఊగిపోతున్నారు. ఇదంతా నిజంగా వారిలో ఉన్న ఉత్సాహమనుకుంటే తప్పులో కాలేసినట్లే. వారిలో ఎక్కువ మంది ఊగుతోంది ఉత్సాహంతో కాదు మద్యం మత్తులో. ఏ రాజకీయ పార్టీ చూసినా ఏమున్నది గర్వకారణం యువత సమస్తం మద్య పీడన పరాయణత్వం అన్నట్లు తాడిపత్రిలోని యువత పరిస్థితి తయారైంది. చాలా మంది యువత మద్యానికి బానిసలై అసాంఘిక కార్యక్రమాలకు, నాయకుల అవసరాలకు పావులుగా మారుతున్నారు. కొందరు నాయకులు డబ్బులు, మద్యం, బిర్యానీలు యువతకు ఎరగా వేసి వారి రాజకీయ, వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటున్నారు. తమ అసాంఘిక కార్యక్రమాలకు ఎక్కడైనా ప్రత్యర్థులు అడ్డుపడినా, అభ్యంతరాలు చెప్పినా ఇలాంటి యువతనే ఉసిగొల్పుతున్నారు. పార్టీ కార్యక్రమాలకు తిప్పుకుంటూ, ర్యాలీలకు, అల్లర్లకు, గొడవలకు, సెటిల్మెంట్లకు వీరిని వాడుకుంటున్నారు. మద్యానికి బానిసలైన యువతను ఉపయోగించుకొని రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు ఉసిగొల్పి వారి బతులను బజారున పడేలా చేసేందుకు కూడా నాయకులు వెనుకాడటం లేదు. ఇదే తీరున జరుగుతుండటంతో ఆ యువత భవిష్యత్తు అంధకారంగా మారడంతో పాటు వారి కుటుంబాలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నాయి. తమ పిల్లలను కనిపెట్టుకొని, వారి భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత తప్పని సరిగా తల్లిదండ్రులపైనే ఉంది.

**:ఉదంతాలు ఇవే..!**

ః:ఇటీవల తాడిపత్రిలో జరిగిన అల్లర్లలో పాలపంచుకున్న 728 మందిలో 60 శాతం మంది 35 ఏళ్ల లోపు యువతే ఉండటం గమనార్హం.

ః:తాడిపత్రిలో జరిగిన అల్లర్ల కేసులకు సంబంధించి ఇప్పటి వరకు అరెస్టయిన 113 మంది నిందితుల్లో

మిగతా 3లో...

# దేవాదాయశాఖ నిర్లక్ష్యంతో మహా అపరాధం

**- సంతేబిదనూరులో విరిగిన తేరు చక్రం - కిందకు పడి ఉంటే భారీగా ప్రాణనష్టం**

**హిందూపురం, మే 27 ప్రభాతవార్త**

బ్రహ్మరథోత్సవ నిర్వహణ అంటే ఎంతో బాధ్యతతో అప్రమత్తంగా నిర్వహించాల్సిన దేవాదాయశాఖ స్థానిక అధికారుల నిర్లక్ష్యం కారణంగా సంతేబిదనూరు వేడుకల్లో మహా అపరాధం జరిగిందని వేద పండితులు, గ్రామస్తులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా భారీగా ప్రాణనష్టం తృటిలో తప్పిపోయిందన్న సంఘటనను గుర్తుచేసుకుని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ప్రసిద్ధి చెందిన వ్యాసరాయులచే ప్రతిష్ఠమైన శ్రీఆంజనేయస్వామి ఆలయ బ్రహ్మరథోత్సవ వేడుకలు ఇటీవల జరిగాయి. తేరును లాగేందుకు, వీక్షించేందుకు వేలాది మంది తరలివచ్చారు. శ్రీసీతారామ లక్ష్మణ సమేత కొలువుదీరిన హనుమాన్ ఉత్సవ విగ్రహాలను రథంపై ప్రతిష్ఠంపచేసి రథం లాగుతుండగా ఓ వైపు చక్రం విరిగిపోవడంతో ఒకసారిగా పక్కకు భారీ కుదుపుతో ఒరిగిపోయింది. ఈ దృశ్యాన్ని చూసిన ప్రజలు భయాందోళనకు గురికాగా మరికొందరు అక్కడి నుండి పరుగులు పెట్టారు. ఈ సంఘటనపై విచారణ చేపట్టాల్సిన దేవాదాయశాఖ ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వేడులకు సిద్ధం చేయడానికి ముందుగా తేరును సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలి. రథ చక్రాలు, ఎగువ భాగంలో వునన నిర్మాణాలు సక్రమంగా వున్నాయా లేదా పరిశీలించాలి. అయితే రెండు మూడేళ్లుగా తేరుకు సంబంధించిన చక్రాలను అరు బయట ప్రదేశంలో పడ వేయడం వల్లనే ఎండకు ఎండి వానకు తడిచి శిథిలావస్థకు చేరుకున్నాయని గ్రామస్తులు స్పష్టం చేశారు. చక్రాల పటిష్టతను పరిశీలంచకుండానే అవి బాగున్నాయని చెబుతూ ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌ను పోలీసు శాఖకు అందించినట్లు తెలిసింది. దీనిపై సంబంధిత శాఖ స్థానిక అధికారి నరసింహరాజును ప్రశ్నించగా ఆర్అండ్‌బి శాఖ ఆ సర్టిఫికెట్ ఇచ్చారని తనకేమి సంబంధం లేదని దాట వేసే ప్రయత్నం చేశారు. తేరు లాగే సమయంలో చక్రం విరిగిపోవడంతో అక్కడే వున్న భక్తులు, పోలీసులపై పడిపోతుందేమోనని తీవ్ర ఆందోళనకు గురయ్యామని, భగవంతుని ఆశీస్సులతో పెనుప్రమాదం తప్పిపోయిందని గ్రామస్తులు పేర్కొన్నారు.



రోడ్డు మద్యలో నిలిచిపోయిన తేరు



చక్రం విరిగిపోయిన దృశ్యం

ఇప్పటికైనా నూతన చక్రాలను పటిష్టంగా తయారు చేయించి భవిష్యత్తులో తమ నిర్లక్ష్యం కారణంగా రథోత్సవ వేడుకల్లో ఎలాంటి దుర్ఘటనలు తలెత్తకుండా వుండేందుకు దేవాదాయశాఖ చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది.

# కౌంటింగ్‌ను శాంతియుతంగా నిర్వహించాలి

**- కౌంటింగ్‌లో సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమైంది**

**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్**



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



హాజరైన కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు


**అనంతపురం కలెక్టరేట్, మే 27 ప్రభాతవార్త**

సాధారణ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను శాంతియుతంగా నిర్వహించేందుకు కలిసికట్టుగా పని చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, అబ్జర్వర్లను ఆదేశించారు. సోమవారం అనంతపురం నగరంలోని జెఎన్‌టియు ఆడిటోరియంలో సాధారణ ఎన్నికలు-2024లో భాగంగా కౌంటింగ్ ప్రక్రియపై సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్ల పాత్ర అత్యంత కీలకమైందన్నారు. అందరూ సానుకూల మనస్తత్వంతో వుండాలని సజావుగా కౌంటింగ్ నిర్వహించాలన్నారు. ఎంత వరకు సిద్ధమైనా కౌంటింగ్ సమయంలో ఏదైనా సంఘటనల జరగవచ్చుని, ఇందుకు సన్నద్ధంగా వుండాలని ఏ రకమైన సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రతి బ్లాక్‌లోను రిజర్వ్ స్టాఫ్‌కు ఒక గది కేటాయించడం జరుగుతుందని అక్కడ వారు వుంటారన్నారు. కౌంటింగ్ సిబ్బందికి కౌంటింగ్ రోజు ఉదయం 6 నుండి 7.30 గంటల వరకు

మిగతా 3లో...

# బ్రహ్మాండ నాయకుడి బ్రహ్మరథోత్సవం

- ఏడుకొండలవాడ వెంకటరమణ గోవిందా గోవిందా అంటూ మారుమోగిన దుర్గం రహదారులు
- వందలాది మంది భక్తుల నడుమ శ్రీనివాసుని బ్రహ్మరథోత్సవం - మహిళల నృత్యాలు, మేళతాళాలతో దద్దరిల్లిన దుర్గం





ప్రత్యేక అలంకరణలో ఉన్న శ్రీనివాసుడు , అశేష జన సమూహం మధ్య స్వామి వారి బ్రహ్మరథోత్సవం లాగుతున్న దృశ్యం

**రాయదుర్గం, మే 27 ప్రభాతవార్త:**
కలియుగ దైవం బ్రహ్మాడ నాయకుడి బ్రహ్మరథోత్సవం సోమవారం అత్యంత వైభవంగా ఘనంగా పట్టణంలో జరిగింది. ఏడుకొండ వాడ వెంకటరమణ గోవిందా గోవిందా అంటూ రాయదుర్గం ప్రధాన రహదారులన్ని గోవిందనామస్మరణతో మారుమోగాయి. వందలాది మంది భక్తున నడుమ శ్రీనివాసుడి బ్రహ్మరథోత్సవం అత్యంత వైభవోపేతంగా సాగింది. పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ప్రసన్న వెంకరటమణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయంలో ఉన్న మూలవిరాట్‌కు వేదపండితులు ఉదయాన్నే సుప్రభాతసేవ, గంగపూజ, పంచామృతాబిషేకం, వస్త్రఅలంకరణ, పుష్పఅలంకరణ, కుంకుమార్చన, మహామంగళహారతి, తీర్థప్రసాదాలు గావించారు. అనంతరం ఉదయం 11గంటలకు స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయం వద్ద ప్రత్యేక అలంకరణతో ఏర్పాటు చేసిన మడుగు తేరులో ఉంచి ఆలయం వద్ద నుండి తేరు బజారులో ఉన్న బ్రహ్మరథోత్సవం వరకు మేళతాలాలు, మహిళల నృత్యాలు, కోలాటాల నడుమ ఊరేగించారు. అనంతరం బ్రహ్మరథోత్సవాన్ని వివిధ పుష్పాలతో సర్వసుందరంగా అలంకరించి హోమాలు, బలిపూజలు చేపట్టి శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీనివాసున్ని బ్రహ్మరథోత్సవంలో ఉంచారు. అనంతరం మధ్యాహ్నాం 12.30నిమిషాలకు తేరు బజారు నుండి బ్రహ్మరథోత్సవాన్ని వినాయక సర్కిల్ వరకు లాగారు. వినాయకసర్కిల్ బ్రహ్మరథోత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు టెంకాయలు, పుష్పాలు సమర్పించి వారి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సాయంకాలం 4గంటలకు అశేష భక్తి జనసమూహంతో వినాయక సర్కిల్ నుండి బ్రహ్మరథోత్సవాన్ని శాంతినగర్‌లోని బొడ్డాయి వరకు లాగారు. ఈ ఊరేగింపులో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి దంపతులు, తెదేపా అభ్యర్థి, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు, వైకాపా అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆంధ్రలోని కళ్యాణదుర్గం, రాయదుర్గం, కర్ణాటకలోని చిత్రదుర్గం, చెళ్ళికెర, మొలకాల్మూరు నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## ఆలయాల హుండీల లెక్కింపు

**హిందూపురం టౌన్, మే 27 ప్రభాతవార్త**
పట్టణంలోని సూగూరు శ్రీఆంజనేయస్వామి ఆలయ హుండీని సోమవారం లెక్కించారు. రెండు నెలలకు గాను 86,325 రూపాయలు హుండీ ద్వారా ఆలయానికి ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వహణ అధికారి తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో హుండీ లెక్కించగా ఏడు నెలలకు గాను 1,13,160 రూపాయల ఆదాయం వచ్చింది. అదేవిధంగా శ్రీవేణుగోపాలస్వామి ఆలయానికి సంబంధించిన ఒక గదిని వేలంపాట నిర్వహించారు.

## వైసిపిదే విజయం

-సదస్సులో గుడ్డంపల్లి వేణురెడ్డి



ప్రసంగిస్తున్న వేణురెడ్డి



హాజరైన పార్టీ నాయకులు

**చిలమత్తూరు, మే 27 ప్రభాతవార్త**
హిందూపురం అసెంబ్లీ స్థానంతో పాటు ఏపిలో వైసిపినే విజయం సాధించనుందని ఆ పార్టీ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన చిలమత్తూరులో ఎంపిపి పురుషోత్తంరెడ్డి కార్యాలయంలో సోమవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన వేణురెడ్డి మాట్లాడుతూ భారీ మెజార్టీతో హిందూపురంలో గెలవబోతున్నామని స్పష్టం చేశారు. పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. సమావేశంలో మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీరామ్‌రెడ్డి, అన్సర్, తదితరులు పాల్గొన్నారు.

## యన్‌టిఆర్ 101వ జయంతికి తరలిరండి కన్వీనర్ శ్రీరాములు



తెదేపా మండల కన్వీనర్ శ్రీరాములు

**బ్రహ్మసముద్రం మే 27 ప్రభాతవార్త,**
నందమూరి తారకరామారావుగారి 101వ జయంతి సందర్భంగా కళ్యాణదుర్గం తెదేపా యంయల్ఎ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుగారి ప్రజావేదిక దగ్గర యన్‌టి రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా మండల వ్యాప్తంగావున్న తెలుగుదేశంపార్టీ అభిమానులు కార్యకర్తలు, ముఖ్యనాయకులు రేపటి కార్యక్రమంను తరలిరావాలని తెదేపా మండల కన్వీనర్ శ్రీరాములు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

## ఉరివేసుకొని విద్యార్థి ఆత్మహత్య

**పుట్టపర్తి టౌన్ మే 27 ప్రభాతవార్త**



ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విష్ణువర్ధన్

పుట్టపర్తి రూరల్ మండల పరిధి లోని వీరజిన్నయ్యపల్లి గ్రామంలో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. సోమవారం స్థానికులు బంధులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. వడ్డే విష్ణువర్ధన్(19) అనంతపురంలోని పివికేకే కళాశాలలో బికాం ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడని, వేసవి సెలవులు కావడంతో గ్రామాలనికి వచ్చి ఇక్కడే ఉంటున్నాడన్నారు. అయితే అతని తండ్రి వడ్డే రాజేష్ మాద్యనికి బానిస అయ్యాడని తీవ్ర మనస్థాపం చెంది ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై పుట్టపర్తి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహన్ని శవ పరీక్షల నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు పోలీసుల విచరణలో తెలియాల్సి ఉంది.

## వినాయక ఉత్సవ సమితి రాజీనామా

**రాయదుర్గం, మే 27 ప్రభాతవార్త:**



విలేఖర్లతో మాట్లాడుతున్న వినాయక ఉత్సవ సమితి సభ్యులు

గత సంవత్సరంలో వినాయక ఉత్సవ చవితిని వినాయక ఉత్సవ సమతి ఆధ్వర్యంలో హిందూ మహాగణపతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించామని, మరింత వైభవంగా నిర్వహించడానికి మరింత బలమైన కమిటిని ఏర్పాటు చేసుకోవడానికి వీలుగా మా బాధ్యతలకు రాజీనామాచేస్తున్నామని వినాయక ఉత్సవ కమిటి ఉపాధ్యక్షులు తట్టే నగేష్, అధికార ప్రతినిధి మద్దిలేటి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డిపల్లి రాజేష్, సహకార్యదర్శులు మాదుగొండే మల్లికార్జున, ఈట్ట గిరీష్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం వారు విలేఖర్లతో మాట్లాడుతూ గత సంవత్సరంలో హిందూ మహాగణపతి ఉత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహించామన్నారు. ఇందుకు సహకరించిన దాతలు, పట్టణ ప్రజలు మరియు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంవత్సరం కూడా హిందూ మహా గణపతి ఉత్సవాలు మరింత వైభవంగా నిర్వహించడానికి మరింత మలైన కమిటిని ఏర్పాటు చేసుకోవడానికి వీలుగా బాధ్యతలకు రాజీనామా చేశామన్నారు. దీనివల్ల ఉత్సవ సమితిలలో పారదర్శకత తీసుకురావడమే కాకుండా దక్షత కలిగిన కొత్త వారికి అవకాశం కల్పించినట్లు అవుతుందని బావిస్తున్నామన్నారు. రాయదుర్గంలో ఇలాంటి ఉత్సవాలు మరింత పారదర్శకంగా వైభవంగా జరగాలని కోరుకుటున్నామన్నారు. కొత్తగా ఏర్పాడబోయే కమిటి కోరుకుంటే మా వ్యక్తిగత పరిస్థితులు అందుకు అనుకూలిస్తే నూతన కమిటికి మేము అన్ని రకాల సహాయ సహకారాలు అందించడానికి ప్రయత్నం చేస్తామని వారు తెలిపారు.

## ఘనంగా బసవజయంతి వేడుకలు

**డి.హీరేహాళ్, మే 27 ప్రభాతవార్త:**




వేడుకల్లో పాల్గొన్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

మండల పరిధి లోని తిమ్మాలాపురం గ్రామంలో సోమవారం ఘనంగా బసవ జయంతి వేడుకలను గ్రామస్థులు పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ సందర్భంగా బసవేశ్వరుని చిత్రపటాన్ని ట్రాక్టర్ పై ఉంచి గ్రామంలో మేళతాలాలతో భారీ ఊరేగింపు చేపట్టారు. ఈ ఊరేగింపులో వైయస్ఆర్‌సిపి అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆయన బసవేశ్వరునికి ప్రత్యేక పూజలు చేపట్టి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టిరింగ్ కమిటి సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, తిమ్మాలాపురం నాయకులు శ్రీధర్, బసవరాజు, జగనాథ్‌రెడ్డి, రమేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాసిక మాసోత్సవం

**రాయదుర్గం రూరల్, మే 27 ప్రభాతవార్త:**



మాసిక మాసోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధి లోని 74ఉడేగోళం గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో సోమవారం ఘనంగా మాసిక మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సిడిపిఓ ప్రభావతి హాజరైయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కిశోర బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని నిత్యం తీసుకోవాలని, ఏవైనా అనుమానాలు ఉంటే అంగన్వాడీ కేంద్రంలో సంప్రదించి సలహాలు, సూచనలు పొందాలన్నారు. అపోహాలు ఉన్న మహిళలు అంగన్వాడీ వర్కర్ల ద్వారా సరైన అవగాహన పొందాలని ఆమె సూచించారు. మహిళలు తరుచూ మంచినీటిని ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ, హెల్పర్లు నాగేంద్రమ్మ, మధ్యాహ్నక్క, లతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోబ్బర్లపల్లిలో ఘనంగా బసవజయంతి

**బ్రహ్మసముద్రం మే 27 ప్రభాతవార్త,**



బసవజయంతి చేస్తున్న దృశ్యం

మండంలోని పడమటి కోడిపల్లి పంచాయితీలోని పోబ్బర్లపల్లిలో బసవజయంతి వేడుకలు సర్పంచ్ మమత గంగాధర అధ్వర్యంలో ఘనంగా వీరశైవ లింగాయత్ బసవ చిత్ర ఫటాన్ని ఎద్దులబండిలో మేళతాళాలతో ఊరేంగించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వీరశైవ లింగాయత్‌లు దైవంగా భావించి ప్రతి సంవత్సరం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్న పోబ్బర్లపల్లి గ్రామస్తులు.

## చిన్నారులకు ప్రభుత్వం సదుపాయాలు కల్పిస్తాం



సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

**కంబదూరు, మే 27 ప్రభాతవార్త**
మండల వ్యాప్తంగా ఈనెల 33న ఉంచి ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల గుర్తింపు సర్వేను ఐఆర్‌టి ఉపాధ్యాయులు నిర్వహించారు. ఇందులో భాగంగా 28 మందిని ఎంపిక చేశామని ఐఆర్‌టి దేవి జయకృప సోమవారం తెలిపారు. జిల్లా అధికారుల సూచనల మేరకు ఈ సర్వే చేపడుతున్నామని చెప్పారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన సదుపాయాలను ఉపయోగకరమైన వస్తువులను అర్హులైన చిన్నారులకు అందిస్తామన్నారు.

## కరెంట్ కోతలతో ఎండుతున్న పంటలు

**కంబదూరు, మే 27 ప్రభాతవార్త**



మీడియాతో మాట్లాడుతున్న రైతు

కరెంట్ కోతలతో కంబదూరు మండలంలో పలు గ్రామాల్లో పంటలు ఎండిపోతున్నాయని రైతుల వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే.. గత మూడు రోజుల క్రితం కదిరిదేవరపల్లి గ్రామానికి చెందిన చిత్తప్ప అనే రైతు తనకున్న వ్యవసాయ పొలంలో టమోటా పంట సాగు చేశారు. అయితే మూడు రోజుల నుంచి విద్యుత్ సరఫరా అందకపోవడంతో పంటల మొలకలొచ్చే సమయంలో ఎండిపోతుందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రైతన్నలు మండిపడుతూన్నరు. ఇదే పరిస్థితి ములకనూరులోకూడా నెలకొని ఉందని ప్రజలు అంటున్నారు. కరెంట్ లేకపోవడంతో ట్యాంకుల దా ్వరా వచ్చే నీటిసరఫరా కూడా నిలిచిపోయిందని తెలియజేశారు. ఇంట్లో పనులు చేసుకోవడానికి ఇబ్బంది పడుతున్నామని మహిళలు విషయాన్ని మీడియా దృష్టికి తీసుకువచ్చారు. సమస్య ఉన్న చోట పర్యటించాల్సిన కంబదూరు మండల విద్యుత్ ఏఈ ఇన్‌చార్జ్ పేరుతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ అధికారులు ప్రజలు రైతుల కష్టాలను గుర్తించి సక్రమంగా విద్యుత్ సరఫరాను అందించాలని కోరుతున్నామన్నారు.


## నేడు ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు

**అమరాపురం, మే 27 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన అమరాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి కన్వీనర్ గణేష్, ఎస్‌సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్ తెలిపారు. కావునా మంగళవారం ఉదయం 10 గంటలకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్న ఎన్‌టిఆర్ జయంతి కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## ఆశా వర్కర్ పై ఎంఎల్ హెచ్ పి వేధింపులు

- ఆత్మహత్యాయత్నం పై విచారణ

**గోరంట్ల మే 27 ప్రభాతవార్త**



జిల్లా వైద్యాధికారికి వనతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

గోరంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచే స్తున్న ఎంఎల్ హెచ్‌పి గౌతమి వేధిస్తోందని ఆమె పరిధిలో పనిచే స్తున్నల ఆశా వర్కర్ శబరి ఈ నెల 7వ తేదీన ఆత్మహత్యాయ త్నానికి పాల్పడింది. దీంతో అప్పట్లో ఆశ వర్కర్ల సంఘం సిపిఎం నాయకు లతోపాటు ఆశా వర్కర్లు రోడ్లుపై ధర్నా కూడా నిర్వహించారు. సమస్య పోలీస్ స్టేషన్ క కూడా వెళ్లింది అయితే సిపిఎం నాయకులతో పాటు ఆశ వర్కర్తు సంఘం నాయకులు ఎంఎల్‌హెచ్‌పి గౌతమి పై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిని మంజువాణికి వినతి పత్రం అందజేశారు. దీంతో ఆమె స్పందించి విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని శ్రీసత్యసాయి జిల్లా నుండి ఎంక్వైరీ ఆఫిసరన గా డాక్టర్ శ్రీనివాస్ రెడ్డిని నియమించారు. దీంతో ఆయన గోరంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సోమవారం విచ్చేసి వైద్యాధికారిని డాక్టర్ శృతితో పాటు సూపరైజర్లు సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా వర్కర్తు ఎంఎల్‌హెచ్‌పి తో వేర్వేరుగా విచారణ జరిపి రాతపూర్వకంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఐదు లేదా ఏడు రోజుల లోపల నివేదికపై అధికారులకు పంపడం జరుగుతుందని ఆయన మీడియాకు తెలిపారు.

## ఉపాధిహామీ కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి పెద్దన్న

**గోరంట్ల మే 27 ప్రభాతవార్త**



ఉపాది కూలీలతో సమస్యలు తెలుసుకుంటున్న వ్యవసాయ సంఘం నాయకులు

ఉపాధి హామి కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పెద్దన్న డిమాండ్ చేశారు. గోరంట్ల మండల పరిధిలోని వడిగేపల్లి, పులగూర్లపల్లి, గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిపనులను వ్యవసాయకూలీలు సంబందింత సమస్యలను తెలుకుసున్నారు. ఈ సందర్భంగా పులగూర్లపల్లి గ్రామ ఉపాధి కూలీలు మాట్లాడుతూ గత 7 వారాల నుండి పనిచేస్తున్నామని ఇప్పటివరకు ఒక్క పేస్లిప్పు కూడా ఇవ్వలేదని ఉన్నతాదికారుల చెప్పినా పట్టించుకోలేదని తెలిపారు. వారం రోజులుపని చేస్తే కేవలం 200నుండి 250 మాత్రమే కూలి పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదే విధంగా కొలతల సమయంలో టెక్నికల్ అసిస్టెంట్ శేఖర్ అవమానకరంగా, అసభ్య పదజాలంతో దూషించి వివక్ష చూపిస్తారని తమ బాధను వ్యక్తం చేశారు. నీళ్ళబిల్లు పనిముట్ల బిల్లు ఊసే లేదని ఆవేతన చెందారు. 10 సంవత్సరాలు అవుతున్న ఒక్కరికి ఒక్క పనిముట్లు ఇవ్వలేదని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఫోన్ సంభాషణ ద్వారా టెక్నికల్ అసిస్టెంట్ దృష్టికి కూలీలు చెప్పిన సమస్యలను తీసుకెళ్ళడం జరిగింది. టెక్నికల్ అసిస్టెంట్ శేఖర్ కూలీలు పనే చేయడం లేదని నిర్లక్ష్యపు సమాధానం చెప్పారు. పెస్లిప్పులు సంబందించి బకాయి ఉన్న అన్ని స్లిప్పులకు రెండు రోజుల్లో ఇస్తామని హామి ఇచ్చరు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సంఘం కార్యదర్శి పెద్దన్న, ఇండ్ల స్థలాల పోరాట కమిటి నాయకులు స్వర్ణలత, ఉపాధి కూలీలు రమేష్, బషీర్, సుజాత, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ జిల్లా డిపిఎంఓ డాక్టర్ కుళ్లాయప్ప నాయక్



తనిఖీ చేస్తున్న దృశ్యం

**పుట్టపర్తి రూరల్ మే 27 ప్రభాతవార్త**
పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శ్రీసత్యసాయి జిల్లా డిపిఎంఒ డాక్టర్ కుళ్లాయప్ప నాయక్ సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, సిబ్బంది హజరు శాతం, కాన్పుల గది, ఆసుపత్రి పనితీరును పరిశీలించారు. (ఎలక్ట్రానిక్ హెల్త్ రికాడ్డు) చేయాలని తెలిపారు. ఏబిహెచ్ఎఐడి మరియు ఈ హెచ్‌ఆర్ నమోదు వలన పేషంట్ ఏ డాక్టర్ వద్దకు వెళ్లి నెంబర్ చెప్పినా దాని ద్వారా అతని ఆరోగ్య పరిస్థితి డాక్టర్ తెలుసుకొని తగు చికిత్స చేయుటకు వీలగునని తెలిపారు. అనవసర సమయం పరీక్షలు తప్పవని తెలిపారు. పేషంట్ అసస్మార్ స్థితిలో ఉన్నా కూడా బయోమెట్రిక్ అతంటికేషన్ ద్వారా అతని పూర్వపు ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని తగు చికిత్స చేయుటకు వీలగునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ జ్యోత్స్న డాక్టర్ ముని చంద్రిక, సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, సీనియర్ ఆసిస్టెంట్ జిగును, స్టాఫ్ నర్స్ పద్మావతి, ల్యాబ్ టెక్నిషియన్ సునిత పాల్గోన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.



చంద్రనాయక్ కుటుంబానికి చెక్కు అందిస్తున్న ఎస్పి

**పుట్టపర్తి రూరల్ మే 27 ప్రభాతవార్త**
జిల్లా పోలీస్ కార్యలయంలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ఇటివల మృతి చెందిన, చంద్రానాక్ కుటుంబానికి 50వేల చెక్కును ఎస్పి మాధవరెడ్డి చేతుల మీదుగా సోమవారం అందజేశారు. హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ 11-4-24 గుండెపోటుతో మృతి చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ చంద్రనాయ్ కుటుంబానికి జిల్లా పోలీస్ కార్యలయంలోని ఎస్పి ఛాంబర్‌లో వారి సతీమణి శాంతమ్మకు జిల్లా ఎస్పి మాధవరెడ్డి విడొ ఫండ్ కింద చెక్కును అందజేశారు. ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మృతుడి కుటుంబానికి రావలసిన ఇతర ఆర్థిక సహాయాన్ని కూడా త్వరలోనే అందిస్తామని తెలియజేశారు. వారికి పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఓ సూజాత, సూసరిండెంట్ సరస్వతి, ఉన్నారు.

## ఎన్నికల ఓట్ల లెక్కింపు పై శిక్షణ కార్యక్రమం



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి భాగ్యరేఖ

**పుట్టపర్తి రూరల్ మే 27 ప్రభాతవార్త**
సార్వత్రిక ఎన్నికలు 2024 ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ఆర్డిఓ భాగ్యరేఖ ఆధ్వర్యంలో అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం పుట్టపర్తి ఎంపిడిఓ కార్యలయంలో నిర్వహించారు. ఆర్ఓ 159 పుట్టపర్తి నియోజకవర్గం రెవిన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన కౌంటింగ్ సూపర్వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్స్, మైక్రో



హాజరైన కౌంటింగ్ అధికారులు.

అబ్జర్వర్లు సిబ్బందికి సంబందించి ఓట్ల లెక్కింపు ప్రక్రియ పై శిక్షణా కార్యక్రమం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ నిమిత్తము 14 టెబుళ్లు, 18 రౌండ్లు ఉన్నాయని, ఉదయం ఎనిమిది గంటలకు పోస్టల్ బ్యాలెట్ సర్వీస్ ఓటర్స్ జరుగును. 8;30 గంటలకు కౌంటింగ్ జరుగునని 17-సి పార్ట్ 2 లో కౌంటింగ్ నమోదు వివరాలు నింపి అభ్యర్థులు లేక ఏజంట్లు సంతకాలు తీసుకొని ఆర్ఓ టెబుల్స్, అబ్జర్వర్ పరిశీలనకు పంపబడును తదుపరి బ్లాక్ బోర్డు నందు నమోదు చేస్తారని, తదుపరి సీలింగ్ చేసి స్ట్రాంగ్ రూముకు పంపుతారని సిఈఓ ఆంధ్రప్రదేశ్ సూచనలు మేరకు జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి తాహసిల్దాల్, వేణుగోపాల్, బుక్కపట్నం, భారతి, నల్లమాడ నాగభూషణం, అమడగూరు రామణాత రెడ్డి, డిఏఓయం వెంకటస్వామి, ఈడియం షేక్షావళి, విఆర్ఓ శ్రీరాములు పాల్గోన్నారు.

## ప్రతి ఒక్కరూ ఎన్నికల కమీషన్ నిబంధనలను పాటించాలి

**పుట్టపర్తి రూరల్ మే 27 ప్రభాతవార్త**



రాజకీయ పార్టీ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ భాగ్యరేఖ

అధికారులు, రాజకీయ నాయకులు, పత్రికా ప్రతినిధులు, సిబ్బంది ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలును ఉల్లంఘించరాదని వారు నియమ నిబంధనలు పాటించాలని వాటిని అతిక్రమిస్తే చట్టరిత్యా శిక్షార్హులు అవుతారని పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ పేర్కోన్నారు. ఆమె సోమవారం ఆర్డీఓ కార్యలయంలో సార్వత్రిక ఎన్నికలలో పోటిచేసిన రాజకీయ పార్టీ నాయకులకు సమావేశం నిర్వహించారు. అభ్యర్థులు కౌంటింగ్ ఏజెంట్లను నియమించాలని స్ట్రాంగ్ రూము విజిట్ ఉదయం 10 నుండి 11 గంటల వరకు మధ్యహ్నాం 3 గంటల నుండి 4 గంటల వరకు అనుమతి కలదని, కౌంటింగ్ హాలు నుందు సెల్‌ఫోన్ నిషిద్దంమని తెలిపారు. ఈ సమావేశమునకు తెలుగుదేశం పార్టీ తరపున శ్రీరామి రెడ్డి, బిఎస్సి గొవిందప్ప, వైయస్సార్సీపి అడ్వకేట్ నాగమల్లేశ్వర్‌రెడ్డి, బిసివై పార్టీ రామాంజినేయులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు, ఖురాన్, అబ్దుల్, వెంకటేష, వేణుగోపాల్, గోవర్దన్, మోపిరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కదిరి నియోకవర్గంకు సంబంధించి 21 రౌండ్లలో ఓట్ల లెక్కింపు

- కౌంటింగ్ సిబ్బంది ముందు రోజే హాజరు కావాలి
- కదిరి ఎన్నికల అధికారి తన్ని వంశీకృష్ణ





సమావేశంలో మాట్లాడుతున్న ఏఆర్ఓ సమావేశానికి హాజరైన అధికారులు

**కదిరి, మే 27 ప్రభాతవార్త**

జూన్ 4వ తేదిన జరిగే ఎన్నికల చివరిదశ కౌంటింగ్ నిర్వహణకు సంబంధించిన కౌంటింగ్ సిబ్బంది జూన్ 3వ తేదిన హిందూపురం సమీపం లోని బిట్స్ కళాశాలలో హాజరు కావాలని కదిరి ఎన్నికల అధికారి, ఆర్డిఓ తన్ని వంశృకృష్ణ పేర్కొన్నారు. సోమవారం కదిరి ఆర్డిఓ క ఆర్యాలయ సమావేశ భవనంలో కదిరి నియోజకవర్గంకు సంబంధించి ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బందికి ఆర్ఓ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ.. జూన్ 4వ తేదిన జరిగే ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి కౌంటింగ్ సిబ్బంది ముందు రోజు హాజరు కావాలన్నారు. కౌంటింగ్ సిబ్బందిని రాండామజేషన్ ద్వారా నియోజకవర్గాలకు టేబుళ్లకు సిబ్బందిని కేటాయించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో సెల్‌ఫోన్ అనుమతి లేదన్నారు. కదిరి నియోజకవర్గంలో మొత్తం 281 పోలింగ్ బూతులు ఉన్నందున, 21 రౌండ్లలో మొత్తం ఓట్ల లెక్కింపు పూర్తి అవుతుందన్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్‌కు సంబం ధించి ఓట్ల లెక్కింపు జరుగుతుందని, అనంతరం ఓట్ల లెక్కింపు జరుగు తుందన్నారు. అనంతరం నిబంధనల ప్రకారం ఈవిఎం మిషన్లు సీలింగ్ చేసి భద్ర పర్చడం జరుగుతుందని, ఎన్నికల కౌంటింగ్‌లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని ఎన్నికల నిబంధ నలను ఉల్లం ఘిస్తే శాఖాపరమైన చర్యలతోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఏఆర్ఓ పుల్లారెడ్డి, ఎన్నికల తహ శీల్దారు ముకుందా, వివిధ మండలాల తహశీల్దార్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రారంభమైన వెబ్ కౌన్సిలింగ్



విద్యార్థికి ఐసిఆర్ ఫారం అందచేస్తున్న దృశ్యం

**తాడిపత్రిరూరల్, మే 27 ప్రభాతవార్త**

స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్-2024 వెబ్ కౌన్సిలింగ్ సోమవారం నుండి ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ శైలేంద్రకుమార్ తెలిపారు. తొలిరోజు 1 నుండి 12 వేల ర్యాంకుల వరకు అభ్యర్థుల ధృవపత్రాలను పరిశీలించినట్లు సిస్టం అడ్మిన్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. మొదటి రోజు జరిగిన కౌన్సిలింగ్‌లో 29 మంది అభ్యర్థులు హాజరైనట్లు ముఖ్య పరిశీలనా అధికారి వీరాస్వామి తెలిపారు. మంగళవారం 12001 నుండి 27 వేల ర్యాంకుల వరకు ధృవపత్రాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు. ర్యాంకుల వారీగా జూన్ 3 వరకు ధృవపత్రాల పరిశీలన, మే 31 నుండి జూన్ 5 వరకు వెబ్ ఆప్షన్స్ నమోదు జరుగుతుందన్నారు. జూన్ 7న సీట్ల కేటాయింపు ఫలితాలను వెల్లడిస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎస్‌టి విద్యార్థులు అనంతపురంలోను మరియు స్పెషల్ కేటగిరి (పిహెచ్, స్పోర్ట్స్) విద్యార్థులు విజయవాడలో మాత్రమే సూచించిన తేదీల ప్రకారం కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు హెల్ప్ లైన్ 9493773778కు సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## భక్తులకు అన్నదాన కార్యక్రమం



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**పుట్లూరు, మే 27 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 32 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఓబులేసు, కె.రామాంజనేయరెడ్డి, బి.రామాంజనేయరెడ్డి, కె.రామచంద్రా రెడ్డి, పూజారి నాగప్ప, బిజెపి శింగన మల నియోజకవర్గం కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు



**తాడిపత్రిఅర్బన్, మే 27 ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి సోమ వారం ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలం కరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామికి, నవగ్రహాలకు అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

## 21 మంది బైండోవర్

**పుట్లూరు, మే 27 ప్రభాతవార్త**

మండలంలోని ఇరుపార్టీలకు చెందిన 21 మందిని సోమవారం బైండోవర్ చేయడం జరిగిందని ఎస్ఐ హేమాద్రి తెలిపారు. జూన్ 4వతేదీన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యగా మండలంలోని ఇరు పార్టీలకు చెందిన 21 మందిని బైండోవర్ చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.



బైండోవర్ చేస్తున్న దృశ్యం

## దివ్యాంగుల పిల్లలను పాఠశాలలో చేర్పించండి



దివ్యాంగ పిల్లలకు బడిలో చేర్పించాలని సర్వే చేస్తున్న ఉపాధ్యాయులు కె. నరసింహులు

**నల్లచెరువు, మే 27, ప్రభాతవార్త:**

సమగ్ర శిక్షణ ప్రాజెక్ట్ స్కూల్ నందు దివ్యాంగుల పిల్లలను నమోదు చేసుకోవాలని మండల కేంద్రంలోని జెడ్పిహైస్కూల్ ఆవరణంలో ఎంఈఓ తిరుపాల్‌నాయక్ సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ సమగ్ర శిక్షా స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు సహిత విద్యా సమన్వయకర్త ఆనంద్‌బాబు ఆధ్వర్యంలో మే 1వ తేది నుండి జూన్ 11వ తేది వరకు మండలంలో ఉన్నటువంటి 0 - 18 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న దివ్యాంగుల పిల్లలను గుర్తించి పాఠశాలలో పేరు నమోదు చేసుకోని పిల్లలను పాఠశాలలో చేర్పించడం, అలాగే బడి మానేసి బయట ఉన్న పిల్లలను పాఠశాలలో చేర్పించడం, దివ్యాంగుల పిల్లలను గుర్తించి పాఠశాలల చేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజూ ప్రత్యేక ఉపాధ్యాయులు కె. నరసింహులు, పి.వినయ్ సర్వే కార్యక్రమంల పాల్గొని మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ సచివాలయాలను సంప్రదించి పిల్లల ఇంటికి వెళ్ళి తల్లిదండ్రుల ద్వారా సమాచారం సేకరించి సర్వే చేయడం జరుగుతుందనీ, సర్వే చేయడంతో పాటు సమగ్ర శిక్షా ద్వారా పిల్లలకు అందించే ట్రాన్స్‌పోర్ట్, ఎస్కార్డ్, లీడర్,గల్స్ అలవెన్స్, ఎయిడ్స్ అండ్ అప్లయన్స్ గురించి తెలియజేశారు. ఇంకా ఎవరైనా 6 సంవత్సరాలు లోపు ఉన్న దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు బడిలో చేర్పించకపోతే 9502772336, 8297012001 నెంబర్‌లకు సంప్రదించాలని తెలిపారు.

## కౌంటింగ్‌ను శాంతియుతంగా నిర్వహించాలి



కౌంటింగ్‌పై శిక్షణ ఇస్తున్న దృశ్యం

**మొదటిపేజీ తరువాయి...** బ్రేక్‌ఫాస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ బ్రేక్‌ఫాస్ట్ పూర్తి చేసుకుని కౌంటింగ్ హాల్‌లోకి వెళ్లాలని, అందరికి ఐడి కార్డులు వుండాలన్నారు. 10 రౌండ్ల కౌంటింగ్ తరువాత కౌంటింగ్ సిబ్బందికి టీ, స్నాక్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం మళ్లీ వచ్చి కౌంటింగ్ కొనసాగిస్తారన్నారు. కౌంటింగ్ ప్రక్రియపై ఎవరూ మాట్లాడరాదని, అలా మాట్లాడితే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి అంశంపైన పూర్తి అవగాహన వుండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఓ వైఖోమ్‌నిదియాదేవి మాట్లాడుతూ కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు జాగ్రత్తగా కౌంటింగ్‌ను నిర్వహించాలన్నారు. కౌంటింగ్ రోజు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధి విధానాలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, రిటర్నింగ్ అధికారులు రాణిసుస్మిత, కరుణకుమారి, వి.శ్రీనివాసులురెడ్డి, వసంతబాబు, వెన్నెల శ్రీను, రాంభూపాల్‌రెడ్డి, జి.వెంకటేష్, ఈఆర్ఓ శిరీష, నోడల్ అధికారులు రఘునాథరెడ్డి, బసవరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తు...యువత చిత్తు..!



తాడిపత్రిలో యువత బతుకు బజారు..!

**మొదటిపేజీ తరువాయి...** 83 మంది 19-35 ఏళ్ల మధ్య వయసున్న వారే కావడం విశేషం.

ః యాడికి మండలం కోనుప్పలపాడులో ఎన్నికల ఘటన సందర్భంగా పోలీసులు రౌడీషీట్లు తెరిచిన 37 మందిలో 12 మంది 35 ఏళ్ల లోపువారే కావడం బాధాకరం.

ఃయాడికి మండలం రామరాజుపల్లిలో ఓ ప్రధాన పార్టీకి చెందిన పంపకాల్లో డిప్లొమో, డిగ్రీ, పీజీ చదువుతున్న ముగ్గురు యువకులే కీలకపాత్ర పోషించడం విశేషం.

ఃతాడిపత్రి పట్టణంలోని వెనుకబడిన ప్రాంతాల్లోని కాలనీలకు చెందిన యువతను కొందరు నాయకులు ఇలాంటి అసాంఘీక కార్యక్రమాలకు ప్రోత్సహిస్తూ ఎన్నికల నేపథ్యంలో వారితోనే పార్టీ కార్యకలాపాలు సైతం నిర్వహింప చేస్తున్నారు.

## పారిశ్రామికవేత్త పడచూరి హరినాథ్ గుండెపోటుతో మృతి

**నల్లచెరువు, మే 27, ప్రభాతవార్త:**

మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా వేరుశనగ ఆయిల్ మిల్ నిర్వహిస్తున్న పారిశ్రామికవేత్త పడచూరి హరినాథ్(57) సోమవారం బెంగళూరులోని హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ గుండెపోటు రావడంతో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. మృతుడు పడచూరి హరినాథ్ నల్లచెరువు గ్రామంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. మండల ప్రజలు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రఘాడ సానుభూతి తెలియజేశారు.



పడుచూరి హరినాథ్ ఫైల్‌ఫోటో

## రైతులకు 90 శాతం సబ్సిడీతో అన్ని రకాల విత్తనాలు అందచేయాలి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**పుట్లూరు, మే 27 ప్రభాతవార్త**

ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న సందర్భంగా రైతులకు 90 శాతం సబ్సిడీతో అన్ని రకాల విత్తనాలు అందచేయాలని, అదేవిధంగా రైతులు, కౌలు రైతులకు పంట రుణాలు మంజూరు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ మల్లికార్జునస్వామికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నా ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో విత్తన సరఫరా చేయడంలేదని, పంట రుణాలు ఇవ్వడం ప్రారంభించలేదన్నారు. రైతులకు అసవరమైన అన్ని రకాల విత్తనాలను 90 శాతం సబ్సిడీతో అందచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల గత ఏడాది 30 లక్షల ఎకరాల్లో పంటల సాగు కాలేదన్నారు. పంటల సాగు, ఉత్పత్తి తగ్గితే ఆహార భద్రతకు ముప్పు ఏర్పడుతుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ పనులు చేపట్టేముందు మట్టి నమూనాలను సేకరించి ఏ పంటలు వేయాలో వ్యవసాయ సిబ్బంది ద్వారా రైతులకు సూచనలు, సలహాలు ఇవాల్సిన అవసరం వుందన్నారు. ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకునేలా 90 శాతం సబ్సిడీతో అన్ని రకాల విత్తనాలను అందించాలని, రైతులు, కౌలు రైతులకు పంటల రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏపి కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్షులు విటి రామాంజినేయులు, మండల కార్యదర్శి గోపాల్, గోపాలక్రిష్ణ, చిన్నకుళ్లాయప్ప, వీరయ్య, నాగేంద్ర, చిన్నిక్రిష్ణుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే దుద్దుకుంట జన్మదిన వేడుకలు



కేట్ కట్‌చేస్తున్న వైసిపి నాయకులు

**పుట్టపర్తి రూరల్ మే 27 ప్రభాతవార్త**

పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలోని వైసిపి కార్యలయంలో ఘనంగా నిర్వహించారు.సోమవారం వైసిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు భారీ కేకును ఏర్పాటు చేసి కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యసాయి జిల్లాను సాధించి తమ ఎమ్మెల్యే చరిత్రలో మిగిలిపొయాడన్నారు.అత్యధికంగా రోడ్లు వేసిన నియోజకవర్గాలలో పుట్టపర్తిని రెండవ స్దానంలో నిలిపాడన్నారు.193 చెరువులకు నీళ్లు నింపే కార్యక్రమాన్ని మొదలు పెట్టడం,నేషనల్ హైవేలు పుట్టపర్తి నియోజకవర్గం మీదుగా తీసుకొచ్చన కీర్తి తమ ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు.నియోజకవర్గంలో 25 వేల ఇళ్లను నిర్మింపజేసి తనకంటూ ప్రత్యేక మార్క్ సాదించాడన్నారు.ఇలా పుట్టపర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి జూన్ 4 న నిర్వహించబోయే ఫలితాలలో విజయం సాధించి పుట్టపర్తి ఎమ్మెల్యే గానే తదుపరి పుట్టిన రోజును జరుపుకుంటాని వారు ధీమా వ్యక్తం చేస్తు పెద్దఎత్తున వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ కన్వీనర్ రంగారెడ్డి,మున్సిపల్ చైర్మెన్ తుంగ ఓబుళపతి,పుడా చైర్మెన్ లక్ష్మినరసమ్మ,గంగాద్రి.అగ్రిబోర్డు చైర్మెన్ అవుటాల రమణారెడ్డి,మహిళా రాష్ట్ర కార్యదర్శి సాయిలీలా రెడ్డి,కౌన్సిలర్‌లు చెరువు భాస్కర్‌రెడ్డి, సాయిగీత, సూర్యగౌడ్,మహిళ నాయకురాలు కవిత నాయకులు మునిమడుగు వెంకటేష్,మూర్తి,గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్‌పైనే వంద శాతం ప్రత్యేక దృష్టి పెట్టాలి

**మొదటిపేజీ తరువాయి...**చేపట్టాలన్నారు. ప్రతి కౌంటింగ్ కేంద్రంలోను పబ్లిక్ అడ్రస్ సిస్టం వుండాలన్నారు. ప్రతి బ్లాక్‌లోను అబ్జర్వర్‌కు ఒక రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో ల్యాండ్ లైన్‌ఫోన్, ఫ్యాక్స్, ఒక టివి వుండాలన్నారు. ప్రతి ఆర్ఓ వద్ద డిప్యూటి తహశీల్దార్, ఒక కంప్యూటర్ ఆపరేటర్‌కు డ్యూటీ వేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ సూపర్‌వైజర్ రిటర్నింగ్ అధికారి ఎదురుగా ముఖం కనబడేలా కూర్చునేలా చూడాలన్నారు. కౌంటింగ్ అయ్యాక ఈవిఎం సీల్ వేసేందుకు ప్రత్యేక బృందం అందుబాటులో వుండేలా చూసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ రిజెక్షన్స్‌కు సంబంధించి ఆర్ఓ హ్యాండ్ బుక్‌లో కౌంటింగ్ చాప్టర్ పూర్తిగా చదవాలన్నారు. కౌంటింగ్ కోసం ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఓ వైఖోమ్‌నిదియాదేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఎఫ్ఓ వినీత్‌కుమార్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, రిటర్నింగ్ అధికారులు రాణిసుస్మిత, కరుణకుమారి, వి.శ్రీనివాసులురెడ్డి, వసంతబాబు, వెన్నెల శ్రీను, రాంభూపాల్‌రెడ్డి, జి.వెంకటేష్, పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్ఓ రమేష్‌రెడ్డి, ఈఆర్ఓ శిరీష, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు ఉమామహేశ్వరమ్మ, వీర్రాజు, గురుస్వామిశెట్టి, నాగయ్య, అరుణకుమారి, నరసింహారావు, రఘునాథరెడ్డి, ఈవి.దేవి, చౌదరి, కుష్బూకొఠారి, సురేంద్ర, ఓబుల్‌రెడ్డి, సుమంత్, వేణుగోపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, నాగరాజారావు, అప్పాజీ, శ్రీదేవి, సిపిఓ అశోక్‌కుమార్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్, సెల్ అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.



పెన్నహోబిళం శ్రీ లక్ష్మినరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మేళతాళాలతో ఉత్సవమూర్తులను కొండ కిందకు తీసుకొస్తున్న దృశ్యం

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మాసిక మహోత్సవం పై అవగాహన కార్యక్రమం



మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి.

**గోరంట్ల మే 27 ప్రభాతవార్త**

మండల పరిధిలోని వానవోలు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మాసికా మహోత్సవం నిర్వహించారు.మే 21 నుండి వారం రోజుల పాటు దేశ వ్యాప్తంగా జరుగుతున్న మాసికా మహోత్సవం వానవోలు గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం మహిళలకు ప్రత్యేకమైనదని నెల నెలా వచ్చే ప్రకృతి సహజమైన రుతుక్రమం గురించిన అపోహలను దూరం చేస్తూ దానిపట్ల అవగాహన కల్పించడమే ఈ మాసికా మహోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి తెలిపారు.రుతుక్రమం,పిరియడ్స్,నెలసరి పేరేదైనా మహిళలకు దీని పైన అవగాహన ఉంది కానీ గ్రామీణ ప్రాంతాలలో సరైన అవగాహన లేక ఎన్నో ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు.అందువలన ఈ కార్యక్రమంలో నెలసరి సమయంలో తీసుకొవలసిన జాగ్రత్తలు,వ్యక్తిగత పరిశుభ్రత, మూఢనమ్మకాలు దాని పైన వున్న అపోహలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నారరాణి,కిశోర బాలికలు,మహిళలు,అంగన్వాడి కార్యకర్తలు, జ్యోతి,శోభ,అంగన్వాడీ హెల్పర్లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హోంగార్డుకు రూ.50వేల సాయం



హోంగార్డు కుటుంబానికి చెక్‌ను అందిస్తున్న సిఐ హేమంత్‌కుమార్

**శ్రీసత్యసాయిజిల్లా, మే 27, ప్రభాతవార్త ప్రతినిధి:**

కుప్పంలో జరిగిన గంగమ్మ జాతర బందోబస్తుకై వెళ్ళి కారు ఢీ కొన్న ప్రమాదంలో గాయపడ్డ హోంగార్డు మల్లికార్జునకు పుట్టపర్తి జిల్లా సోషల్ మీడియా, సైబర్ క్రైం విభాగం సిఐ హేమంత్‌కుమార్ రూ. 50వేల ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. మల్లికార్జున ఎడమకాలి పాదానికి తీవ్రంగా గాయడం కావడంతో శస్త్రచికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మల్లికార్జునను, ఆయన కుటుంబాన్ని సిఐ పరామర్శించి చెక్కు రూపంలో ఈ ఆర్థిక సాయం అందించాలరు. దీంతో మల్లికార్జునతో పాటు ఆయన కుటుంబ సభ్యులు సిఐకు కృతజ్ఞతలుత తెలియజేశారు. దీంతో సిఐ హేమంత్‌కుమార్ చూపిన ధాతృత్వానికి పోలీస్ శాఖతో పాటు, పలువురు ప్రముఖులు శాభాష్ అంటూ ప్రశంసించి అభినందనలు తెలియజేశారు.

**CHANGE OF NAME**

I YASHODAMMA(old name)W/O BHUSHANAM ADINARAYANAPPA, Residency. D.No:5-1, PEDDAREDDYPALLI, PARIGI MANDAL, Sri Sathya Sai District, A.P,. Changing MY NAME From YASHODAMMA(old name) To **BHUSHANAM YASODAMMA**(new name) Hence forth I am being called as **BHUSHANAM YASODAMMA** ( NEW NAME)FOR ALL PURPOSES.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా సిరివెల్ల గోపాల్ S/o సిరివెల్ల నారాయణస్వామి, 3/706-11-3, కృష్ణాపురం 7వ రోడ్డు, ఎల్లనూరు రోడ్డు, తాడిపత్రి నందు నివసిస్తున్న సిరివెల్ల గోపాల్ తన ఆస్తిని తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, తాడిపత్రి బ్రాంచ్ నందు వారు ప్రాపర్టీని తాకట్టు పెడుతున్నారు. ఈ షెడ్యూల్స్ స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

**SCHEDULE OF IMMOVABLE PROPERTY**

This Property holder Name : **SIRIVELLA GOPAL**

**SY NO: 743B, 743B,Total : 2.43 Cents**

The property is situates in TADIPATRI mandal with the following particulars.

**DOC NO: 6510/2023**

**East: ఇదే సర్వేలో గల 13వ ప్లాటు, South: ఇదే సర్వేలో గల 14వ ప్లాటు, West : ఎస్.పద్మావతి గారి 12వ ప్లాట్‌లోని సాగా భాగం మరియు 11వ ప్లాటు, North: 30 అడుగుల రోడ్డు**

C.RAMESHNATHA REDDY (Advocate), THADIPATRI

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా కావలి శివకృష్ణ S/o కావలి రంగయ్య, 15/21, గంధినగర, తాడిపత్రి, అనంతపురం జిల్లా 515411 నందు నివసిస్తున్న కాలవలి శివకృష్ణ తన ఆస్తిని తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, తాడిపత్రి బ్రాంచ్ నందు వారు ప్రాపర్టీని తాకట్టు పెడుతున్నారు. ఈ షెడ్యూల్స్ స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

**SCHEDULE OF IMMOVABLE PROPERTY**

This Property holder Name : **KAVALI SHIVA KRISHNA**

**SY NO: 591-D**

The property is situates in TADIPATRI mandal with the following particulars.

**DOC NO: 1097/2014**

**East: పబ్లిక్ రోడ్డు, South: హాజివలి గారి ఇల్లు, West : నారాయణమ్మ గారి ఇల్లు, North: ఆదినారాయణ గారి ఈ మధ్యగల ఇల్లు.**

C.RAMESHNATHA REDDY (Advocate), THADIPATRI

## గొడవలకు పాల్పడేతే ఉపేక్షించేదే లేదు

**మొదటిపేజీ తరువాయి...** కౌంటింగ్ ప్రశాతంగా జరిగేలా సహకరించాలని కోరారు.

డిఆర్ఓ కొండయ్య మాట్లాడుతూ, అభ్యర్థులు జూన్ 1వ తేదిలోగా కౌంటింగ్ ఏజెంట్ల వివరాలను సంబంధిత ఆర్ఓలకు ఫార ం-18 పూరించి అందించాలని, మూడు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు తప్పనిసరిగా జతపరచి రెండు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. తద్వారా ఐడి కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పోటీ చేసిన అభ్యర్థులు వారి ఏజెంట్లు తప్పనిసరిగా ఐడి కార్డులను ధరించి ఉండాలన్నారు. ఐడిలు లేని వారికి కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించడం జరగదని డిఆర్ఓ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో హిందూపురం పార్లమెంట్ తెదేపా అభ్యర్థి బి.కె.పార్థసారథి, వైసిపి తరఫున వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తరఫున భాగ్య, ఎస్‌యుసిఐ తరఫున రమేష్‌ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్లు, మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు - ఎస్ఐ



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ

**పుట్లూరు, మే 27 ప్రభాతవార్త**

ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ హేమాద్రి హెచ్చరించారు. సోమవారం పుట్లూరు బస్టాండ్ సర్కిల్‌లో గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జూన్ 4న జరుగు సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ రోజు ఏ పార్టీ గెలిచినా సభలు సమావేశాలు నిర్వహించడం, బాణసంచా పేల్చడం, గొడవలు పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించమని చట్ట ప్రకారం శిక్షించడం జరుగుతుందన్నారు. కావునా గ్రామాల్లో ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలన్నారు. గొడవలకు వెళ్లే ముందు తమ భార్య పిల్లల గురించి ఆలోచించాలన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే తమదైనశైలిలో చర్యలు తీవ్రంగా వుంటాయని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

04ATP27_04ATP27.qxd 27-05-2024 PM 10:30 Page 1



# కౌంటింగ్ ఏజెంట్లపై దగ్గుపాటి ప్రసాద్ ఫోకస్

## - అర్బన్ కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశం - కౌంటింగ్‌లో అప్రమత్తంగా ఉండాల్సిన అంశాలపై చర్చ - మంగళవారం నిర్వహించే ఎన్టీఆర్ జయంతికి ఏర్పాట్లపై చర్చ

అనంతపురం అర్బన్, మే 27 ప్రభాతవార్త

జూన్ 4న జరగనున్న ఎన్నికల కౌంటింగ్‌కి సంబంధించిన ఏర్పాట్లపై అనంతపురం అర్బన్ దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇదే అంశంపై ఆయన సోమవారం తన కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. పలు డివిజన్లకు చెందిన ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఏజెంట్ల విషయంలో మనం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నామో అంతకు మించిన జాగ్రత్తలు కౌంటింగ్‌లో ఉండాలన్నారు. ముఖ్యంగా ఏజెంట్లుగా ఎవర్ని నియమించాలన్న దానిపై కూడా చర్చించారు. ఏజెంట్లకు అన్ని నియమనిబంధనలు తెలిసి ఉండాలన్నారు. అంతే కాకుం డా కౌంటింగ్ పోస్టల్ బ్యాలెట్ ఓట్లు మనకు చాలా ముఖ్యమన్నారు. ప్రతి 5 వందల ఓట్లకు ఒక టేబుల్ ఉంటుందని, అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎక్కువగా ఉన్నాయని, మనకు టేబుల్స్ ఎక్కువగా ఏర్పాటు చేస్తారన్నారు.

అందుకే అన్ని టేబుల్స్‌కు ఏజెంట్లు ఉండాలన్నారు. పోస్టల్ బ్యాలెట్‌లో ఇన్ వాలిడ్ ఎక్కువగా ఉంటాయని, దీనిపై పూర్తి అవగాహనతో మనం ఉండాలన్నారు. రెండు మూడు రోజుల్లో ఏజెంట్ల జాబితా సిద్ధం చేద్దా మన్నారు.



మాట్లాడుతున్న దగ్గుపాటి ప్రసాద్

**ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహిద్దాం :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నందమూరి తారక రామారావు జయంతిని మంగళవారం పెద్ద ఎత్తున నిర్వహించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దగ్గుపాటి సూచించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో బయట ఎక్కడా ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులు అర్పించే అవకాశం లేదని, అందుకే అనంతపురం అర్బన్ నియోజకవర్గ కార్యాలయంలో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ముందుగా కార్యాలయంలో వేడుకలు నిర్వహించిన తర్వాత ప్రభుత్వాసుపత్రి అన్నా క్యాంటీన్ల వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల సంఘం సమీక్ష



వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న దృశ్యం



పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు

అనంతపురం కలెక్టరేట్, మే 27 ప్రభాతవార్త

ఢిల్లీలోని ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా కార్యాలయం నుండి సోమవారం 2024 సార్వత్రిక ఎన్నికలపై కేంద్ర ఎన్నికల సంఘంన కమీషనర్లు జ్ఞానేశ్‌కుమార్, సుఖ్బీర్‌సింగ్‌సందులతో కలిసి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమీషనర్ రాజీవ్‌కుమార్ సమీక్ష నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రా ల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల ఓట్ల కౌంటింగ్ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమీష నర్ దిశా నిర్దేశం చేశారు.

అనంతపురం కలెక్టరేట్‌లోని ఎస్ఐసి హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్, నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్ నిదియాదేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమీషనర్ రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ జూన్ 4వతేదీన నిర్వహిం చనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకంగా ప్రశాంత వాతా వరణంలో నిర్వహించేలా పటిష్ఠమైన ప్రణాళికలతో నిర్వహిం చాలని ఆదేశిం చారు. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో మినహా పలు రాష్ట్రాల్లో ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సిబ్బంది ప్రశాంత వాతా వరణంలో నిర్వహిం చారని, ఎటువంటి సమస్యలు లేకుండా పో లింగ్ నిర్వహించిన ఎన్నికల సిబ్బందిని అభినందించారు. అదే స్ఫూర్తితో ఎటువంటి శాంతి భద్రతల సమస్య లేకుండా కౌంటింగ్ ప్రక్రి యను పూర్తి చేసేందుకు రిటర్నింగ్ అధికారులు పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకుని అమలు చేయాల న్నారు. కౌంటింగ్ వరకు నియమించిన సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ అందించాలన్నారు. ఈవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతను రిటర్నింగ్ అధికారులు ప్రతిరోజు సందర్శించాలని తెలియచేశారు.

# రేపు ఐదో తరగతి మిగులు సీట్లు భర్తీకి కౌన్సిలింగ్

## - డిసిఓ అంగడి మురళీ కృష్ణ వెల్లడి

అనంతపురం న్యూటౌన్, మే 27 ప్రభాతవార్త

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకులాల్లో/ అంబేద్కర్ గురుకులాల్లో 2024-25 విద్యా సంవ త్సరమునకు 5వ తరగతిలో మిగులు సీట్ల భర్తీకి బిఆర్ఎజి సెట్- 2024 ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మార్కుల ఆధారంగా బాలుర పాఠశాలలో ఉన్న 26 ఖాళీలను, బాలికల పాఠశాలలో ఉన్న 12 ఖాళీలను 1:3 నిష్పత్తిలో కురుగుంట గురుకుల పాఠశాలలో కౌన్సిలింగ్ నిర్వహిస్తు న్నామని ఉమ్మడి జిల్లాల ఎపిఎస్‌డబ్ల్యూఈఐఎస్ గురుకులాల సమన్వయా ధికారి అంగడి మురళీ కృష్ణ సోమవారం ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి బాలురకు సంబంధించి ఎస్సీ కేటగిరిలో 22 నుంచి 20 మార్కుల వరకు అనగా జెండర్ ర్యాంకు 7133 నుంచి 7936 వరకు, ఎస్‌ఐ కేటగిరిలో 30 మార్కులకు అనగా జెండర్ ర్యాంక్ 3375 నుంచి 3435 వరకు, బిసి కేటగిరిలో 47 మార్కులకు అనగా జెండర్ ర్యాంక్ 54 నుంచి 71 వరకు, ఓసి కేటగిరిలో 46 మార్కులకు అనగా జెండర్ ర్యాంకు 111 నుంచి 117 వరకు పొందిన బాలురకు ఈ నెల 29వ తేదీ ఉదయం అనంతపురం రూరల్ మండలం కురుగుంట గురుకుల పాఠశాలకు సంబంధించి ఎస్సీ కేటగిరిలో 21 మార్కులకు అనగా జెండర్ ర్యాంక్ 9711 నుంచి 9778 వరకు, బిసి కేటగిరిలో 44 నుంచి 43 మార్కుల వరకు అనగా జెండర్ ర్యాంక్ 201 నుంచి 308 వరకు, ఓసి కేటగిరిలో 45 నుంచి 44 మార్కుల వరకు అనగా అండర్ ర్యాంక్ 171 నుంచి 211 వరకు పొందిన బాలికలకు కూడా కురుగుంట గురుకుల పాఠశాలలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలియజేశారు. మార్కుల ఆధారంగా కౌన్సిలింగ్‌కు ఎంపిక అయిన వారికి సమాచా రమును అప్లికేషన్ సమయంలో ఇచ్చిన మొబైల్ నెంబర్‌లకు అందించామని తెలిపారు. కావున ఎంపిక అయిన విద్యార్థులు తమ మెరిట్ కార్డ్, నాల్గవ తరగతి స్టడీ ఆధార్ కార్డ్, ఇన్‌కం, క్యాస్ట్ కాపీలతో ఆయా తేదీలలో ఉదయం 9:00 గంటలలోపు కౌన్సిలింగ్‌కు హాజరు కావాలన్నారు. బాల బాలికల పాఠశాలల్లో ఉన్న 38 ఖాళీలకు 1:3 నిష్పత్తిలో కౌన్సిలింగ్ నిర్వహి స్తున్నందున, కౌన్సిలింగ్‌కు వచ్చిన విద్యార్థులందరికీ సీట్ గ్యారెంటీ లేదని విషయాన్ని గమనించాలన్నారు. ఏదేని సందేహాలకు దగ్గర్లోని అంబ ేద్కర్ గురుకులం లేదా అనంతపురంలోని డిసిఓ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# ఏడిసిఏ సీనియర్ వడ్డే జట్టుకు కెప్టెన్ గిరినాథ్‌రెడ్డి

## - ఏడిసిఏ సెక్రటరి కె.మధు ఆచారి



కెప్టెన్ పి.గిరినాథ్‌రెడ్డి

అనంతపురం క్లాక్‌టవర్,మే 27,ప్రభాతవార్త: అనంతపురం డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ఏడీసీఏ సీనియర్ వడ్డే జట్టుకు గిరినాథ్‌రెడ్డి నాయకత్వం వహి స్తున్నాడు.మే 28 నుండి జూన్ 3 వరకు కడపలో జరగనున్న ఏడీసీఏ సౌత్ జోన్ సీనియర్ వడ్డే ఇంటర్ డిస్ట్రిక్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనెందుకు ఏడీసీఏ వన్ డే టీమ్‌ను ప్రకటించారు.టీమ్ కెప్టెన్‌గా పి.గిరినాథ్‌రెడ్డి, ఎం.కె.దత్తారెడ్డి, జి. సంపత్‌కుమార్,ఎస్.మహబూబ్‌పీరా, బి.యోగా నంద, ఎం. రాజ కుళ్ళాయప్ప,బి.వినయ్‌కుమార్, బి.సంతోష్, ఎం.దీపక్, జి. మల్లికార్జున,ఎస్.కమిల్, పి.అర్జున్‌టెండూల్కర్, టి.మహేంద్రారెడ్డి, ఎస్. రోహిత్ రోషన్,చైత్ర వర్ధన్,జీవన్ సాహిత్, ప్రమోద్‌లను ఎంపిక చేశారు.టీమ్ కోచ్ నజీర్ అహమ్మద్.

# ఏపిఏ సౌత్ జోన్ అండర్-19 టోర్నమెంట్ ప్రారంభం

## - ఏడిసిఏ సెక్రటరి కె.మధు ఆచారి



మ్యాచ్‌ల కోసం సిద్ధం చేసిన గ్రౌండ్

అనంతపురం క్లాక్‌టవర్,మే 27,ప్రభాతవార్త: అనంతపురం డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ఏసీఏ సౌత్ జోన్ అండర్-19 పురుషుల ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్‌లకు గ్రౌండ్ సిద్ధం చేశారు.ఏసీఏ సౌత్ జోన్ అండర్ -19(వన్ డే)క్రికెట్ టోర్నమెంట్ 28 మే నుండి 3 జూన్ వరకు అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ అనం తపురంలో నిర్వహిస్తున్నాము.నేడు బి గ్రౌండ్‌లో అనంతపురం వర్సెస్ నెల్లూ రు జట్ల మద్య మ్యాచ్ జరుగును.ఎ గ్రౌండ్‌లో కడప వర్సెస్ కర్నూల్ జట్ల మద్య మ్యాచ్ జరుగుతుంది.

# ఖరీఫ్‌లో రైతులందరికీ 90 శాతం సబ్సిడితో రైతులకు అందించాలి

## - పంటల భీమా తక్షణమే రైతులకు అందించాలి - రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున

అనంతపురం, మే 27 ప్రభాతవార్త బ్యూరో

ఏపిరైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని మండల తహశీల్దారు కార్యాలయాల దగ్గర వినతిపత్రాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు అనంతపురం రూర ల్ మండల తహశీల్దారు సుబ్రహ్మణ్యం నాయుడుకి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భ:గా ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా రైతాంగం ప్రతి ఏటా ప్రకృతి వైపరీత్యాలతో చీడపీడలతో వేరుశనగ, పత్తి మిరప, వరి, మొక్కజొన్న, కంది ఆముదం జొన్న, సజ్జ, ఉలవ, పెసర, అలసంద, అనేక రకమైన పంటల ప్రైవేట్ వ్యక్తులందరూ అధిక వడ్డీలతో తీసుకొని సాగు చేసి పెట్టిన పెట్టుబడి ఒకపక్క రాక మరోపక్క ప్రక్కన నకిలీ విత్తనాల వలన నష్టపోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాలలో నాణ్యమైన విత్తనాలను రైతులకు సరిపడు విత్తనాలు పూర్తిగా స్టాక్ పెట్టి రైతులకు ఎన్ని ఎకరాలు సాగు చేస్తే అన్ని ఎకరములకు అన్ని రకాల విత్తనాలను ఎరువులను పురుగుల మందులను 90 శాతం సబ్సిడితో ఇచ్చి పంటలు పండిన తర్వాత మద్దతు ధరతో రైతు భరోసా కేంద్రాల ద్వారా పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటలన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి, నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మే షాపు యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారి నా రైతుల తలరాతలు మారలేదని వాపోయారు. పంటల భీమా విషయానికి వస్తే కేవలం ప్రవేట్ ఇన్సురెన్స్ కంపెనీలకి లాభం తప్ప రైతు లకు ఏ మాత్రం ఒక్క రూపాయి కూడా పంటలు భీమా వచ్చిన దాఖలాలు లేవన్నారు. గతము నుంచి ఏపి రైతు సంఘం తర పున పంటల భీమాలో సమ గ్రమైన సమూలమైన మార్పులు తీసుకుని రావాలన్నారు. రైతలని అన్ని విదాలుగా ఆదుకోవాలని ఏపి రైతు సంఘం తరపున డిమాండ్ చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ మండల కార్యదర్శి ఎం.రమేష్, రైతు సంఘం నాయకులు, రాము, జంగాలపల్లి, భాస్కర్‌రెడ్డి, అక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నేతలు

# మాత రమాబాయి అంబేద్కర్‌కు నివాళులు

అనంతపురం న్యూటౌన్, మే 27 ప్రభాతవార్త

మాత రమాబాయి అంబేద్కర్ 88వ వర్ధంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోషియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కటిక జయరామ్ ఆధ్వర్యంలో సోమవారం మీనక్షమ్మ సమ్మిళిత వికాస కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హాజరైన వక్తలు మాట్లాడుతూ.. ప్రతి గొప్ప వ్యక్తి విజయాల వెనుక ఓ స్త్రీ మూర్తి ఉ ంటుందన్న న ఇజాన్ని మన తల్లి ర మాభాయి నిరూపించారన్నారు. మనం బాబాసాహెబ్ అంబేద్కర్లము కాలేము కానీ ప్రతి స్త్రీ మూర్తి రమాబాయి తన తండ్రిని, భర్తని, కొడుకుని లేదా మనవణ్ణి ఉన్నత వ్యక్తిగా తీర్చి దిద్దే అవకాశం ఉంటుందన్నారు. అమ్మబాటలో ఓ ప్రయత్నం మీరు చేయండి అమ్మను ఆదర్శంగా తీసుకోండి అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అదే విధంగా రమాభాయి అం బేద్కర్‌కి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు గంధం ప్రకాష్‌బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా, రమేష్, ఉపాధ్యక్షులు శాంతిముని, ఆర్థిక కార్యదర్శి లక్ష్మి నారాయణ, టీచర్ వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.



మాత రమాబాయి అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# మండల వ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాలలో రాయితీ వేరుశనగ పంపిణీ

## - పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వరమ్మ

కూడేరు, మే 27 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో జరుగుతున్న ఖరీఫ్-2024 సంవత్సరం ప్రభుత్వం అమలు చేస్తున్న రైతులకు రాయితీ వేరుశనగ విత్తన పంపిణీని జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమా మహేశ్వరమ్మ, డివిజన్ ఏడిఏ మీనుగ రవి పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి, ఏఈ ఓవిహెచ్ఏలతో రైతుల రిజిస్ట్రేషన్ గురించి చర్చించారు. ఎంఏఓ గోడౌన్‌లో ఉన్న వేరుశనగ కాయలు రాయితీ వేరుశనగ న ఆణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. 74 శాతం పైన ఉన్న పెల్లింగ్ పెర్సెంటేజ్ ఉన్న రాయితీ వేరుశనగ కాయలను రైతులకు పంపిణీ చేయాలని మండల వ్యవసాయ సిబ్బందికి తెలియజేశారు. ఇంతవరకూ కూడేరు మండల వ్యాప్తంగా 12 ఆర్‌బికె కేంద్రాలకు 1503 క్వింటాళ్ల రాయితీ వేరుశనగ విత్తన కాయలు చేరాయని ఇంత వరకు 1562 మంది రైతులకు 1389 రాయితీ వేరుశెనగకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వీరిలో 900 మంది రైతులు 1104 క్వింటాళ్ల రాయితీ వేరుశెనగను పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వజియ్‌కుమార్, ఏఈఓ శైలజా, విహెచ్ఏ సాజియా, ఎంపిఓ యాస్మిన్, ఆయా రైతు భరోసా కేంద్రాలకు సంబంధించిన రైతులు పాల్గొన్నారు.



రాయితీ విత్తన వేరుశనక్కాయలను పరిశీలిస్తున్న అగ్రికల్చర్ జిల్లా అధికారులు

# వైద్య సేవలు అందించడంలో వెనుకబడ్డ వారికి మెమోలు అందించండి

## - డిఎంహెచ్ఓ డాక్టర్ ఈ.బి.దేవి

అనంతపురం, మే 27 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ సమావేశ భవనంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.దేవి అధ్యక్షతన వివిధ రకాల వైద్య సేవలు అందించడంలో వెనకబడిన వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల వైద్య అధికారులు, ఇతర సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబి.దేవి మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందించే అన్ని రకాల వైద్య సేవలలో 98శాతం ప్రగతి సాధజంచాలని ఆదేశించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు సమీక్ష సమావేశాలు నిర్వహించి వైద్య సేవల ప్రగతి సాధజంచడంలో వెనుకబడ్డ ఏఎన్ఎంలను గుర్తించి వారికి మెమోలను ఇచ్చి వైద్య సేవలు అందించడంలో వెనుకబడ్డానికి కారణాలు తెలుసుకో వాలని ఆదేశించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు అందించే వ్యాధి నిరోధక టీకాలలోను, గర్భిణీ స్త్రీల నమోదు, వైద్య సేవలు అందించ డం లోనూ ఐ రిస్క్‌లో ఉన్న టువంటి గర్భిణీ స్త్రీలను గుర్తించడంలోనూ అన్ని రకాల వైద్య సేవలు అందించడంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ యుగంధర్, స్టాటిస్టికల్ అధికారి మహమ్మద్ రఫీ, సంబంధిత సూపర్‌వైజర్ సిబ్బంది లక్ష్మన్న, హేమలత, జమీల, రాజు మొదలగు వారు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న డిఎంహెచ్ఓ డాక్టర్ ఈ.బి.దేవి

# .రైతన్నకు 90శాతం సబ్సిడితో విత్తనాలు అందించాలి

## - ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్పయాదవ్

శింగనమల, మే 27 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్‌లో రైతులందరికీ 90శాతం సబ్సిడితో విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అందించాలని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశ్వారు. సోమవారం వారు మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు సోబన్ బాబుకు వినతిపత్రం అందించారు. అనంతరం వారు పత్రికా సమావే శంలో మాట్లాడుతూ.. జిల్లా రైతాంగం ప్రతి యేటా ప్రకృతి వైప రీత్యాలతో తీవ్రంగా నష్టపోతున్నారని, పంటల భీమా వెంటనే రైతులకు అందించాలని, పంట రుణాలను స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు మంజూరు చేయాలని గతరెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉద్యాన పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవానలి ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, సిపిఐ నాయకులు వెంకట రెడ్డి, నారప్ప, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు, చంద్రశేఖర్, భయన్న, కోనప్ప, ప్రభాకర్, విజయ్, దైవ యత్నం, దుబ్బన్న, గంగ రాజు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



తహశ్శల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న ఏపి రైతు సంఘం నేతలు

# విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు 90 శాతం సబ్సిడితో రైతులకు సరఫరా చేయాలి

## - పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

కూడేరు, మే 27 ప్రభాతవార్త

.రైతులను అన్ని విధాలా ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఏపి రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం రోజు కూడేరు మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో నాయకులు తహశీల్దారు రత్నరాజ్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కురుగుంట మనోహర్ మాట్లాడుతూ. 90శాతం సబ్సిడితో రైతులకు అన్ని రకాల విత్తనాలు పురుగుల మందులు ఎరువులు సరఫరా చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా గతంలో నష్టపోయిన పంటలకు ఇంత వరకు నష్ట పరిహారం చెల్లించకపోవడం బాధాకరమైన విషమని తక్షణం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు ఎ రువులు పంపిణీ చేయడమే కాకుండా పండించిన పంటలను సైతం ప్రభుత్వమే మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాములు, ప్రసాద్, మల రాయుడు, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

# 48 గంటల్లో ఏర్పాట్లు పూర్తి కావాలి

## - కౌంటింగ్ కేంద్రాల్లో వేగవంతంగా పనులు చేపట్టాలి - జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ - జేఎన్‌టియుఏలో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





కౌంటింగ్ కేంద్రంలో తనిఖీ చేస్తున్న కలెక్టర్, ఇతర జిల్లా స్థాయి అధికారులు

అనంతపురం, మే 27 ప్రభాతవార్త బ్యూరో

సాధారణ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల్లో 48 గంటల్లో ఏర్పాట్లు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి అనంతపురం నగరంలోని జెఎన్‌టియుఏలో సాధారణ ఎ న్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్‌కేంద్రాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. కౌంటింగ్ కేంద్రాల్లో పూర్తిగా బ్యారికేడింగ్ చేయాలని, కిటికీలను కూడా పూర్తిగా కవర్ చేసి గ్రిల్ ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి అధికారులు, ఏజెంట్లు, అభ్యర్థులు వచ్చేందుకు బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల్లో టేబుల్స్ కుర్చీలు వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల్లో టేబుల్స్, కుర్చీలు వెంటనే ఏర్పాటు చేయాలని ఆర్ఓలను ఆదేశించారు. టేబుల్స్ ఏర్పాటు విషయమై స్కెచ్ పక్కాగా వేయాలన్నారు. ప్రతిరోజు కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించడం జరుగుతుందని, ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఉండరాదన్నారు. కౌంటింగ్ పూర్తి అయ్యాక ఈవిఎం సీల్ వేసే ప్రక్రియ కోసం చర్యలు తీసుకోవా లన్నారు. ఎన్నికల అధికారులకు టీ, స్నాక్స్ అందించేందుకు ఏర్పాట్లు చేప ట్టాల న్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈఓ వైఖోమ్ నిదియాదేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, రిటర్నింగ్ అధజకారులు రాణిసుస్మిత, కరుణ కుమార్, వి.శ్రీనివాసులురెడ్డి, వసంతబాబు, వెన్నెల శ్రీను, రాంభూపాల్‌రెడ్డి, జి.వెంకటేష్, నోడల్ అధజకారులు ఓబుల్‌రెడ్డి, అప్పాజి, రూప్ల నాయక్, శోభారాణి, గురుస్వామిశెట్టి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, వివిధ శాఖల అధికారులు, తహశీల్దారు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ సీఎం కావాలని దేవాలయంలో పూజలు

## - డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సోమర జయచంద్రనాయుడు

అనంతపురం, మే 27 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో మరోమారు వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి కావాలని, జిల్లాలో ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డితోపాటు 14 మంది అభ్యర్థులు విజయం సాధజంచాలని డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సోమర జయచంద్ర నాయుడు ఆధ్వర్యంలో ఒకటవ రోడ్డు శివాయలంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. రాష్ట్రంలో అన్ని విధ్యాల అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి మరోసారి విజయం సాధిస్తే బాగు ంటుందని ఆకాంక్షి ంచారు. ఎమ్మెల్యేలు జిల్లాల 14 మంది ఇద్దరు ఎంపిలు గెలవాలని శివాల యంలో ప్రత్యేక పూజలు చేశారు. రైతులు ఇతర సామా జిక వర్గాలకు సంబం ధించిన వారు అన్ని విధాల లబ్ది పొందాలంటే వైఎస్ ఆర్‌సిపి ప్రభు త్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయ కులు వడ్డే మహేష్, రామలింగారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శివాలయంలో పూజల్లో పాల్గొన్న జేప చందర్‌నాయుడు ఇతర నాయకులు

# సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల కవాతు

.శింగనమల, మే 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని సమస్యాత్మ క గ్రామాల్లో సోమవారం స్పెషల్ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో కలసి ఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యం లో పోలీసులు కవాతు నిర్వహించా రు. పెద్ద మట్లగొంది, చిన్న మట్ల గొ ంది మండల కేంద్రంలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు ప్రజలతో మాట్లాడుతూ. ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవాలను నిర్వహించడం నిషేదమన్నారు. శాంతి భద్రతలకు విఘా తం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఎలాంటి ఘర్షణలు, అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడకుండా ఉండాలని చట్ట వ్యతిరే కమైన పనులుచేస్తే వారు తగిన ఫలితం అనుభవించక తప్పదని వారు అన్నా రు. ఈ కవాతులో ఏఎస్ఐ చితంబరప్ప, పోలీస్‌స్టేషన్ సిబ్బంది బాషా, సా యి, అంజన్‌రెడ్డి, ధనుంజయ, స్పెషల్ రాపిడ్ ఫోర్స్ బలగాలు పాల్గొన్నాయి.



మండల కేంద్రంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

# 13వ రోజు కొనసాగిన సమ్మర్‌ఉచిత క్యాంపు

అనంతపురం న్యూటౌన్, మే 27 ప్రభాతవార్త

జిల్లా గ్రంథాలయంలో ఉచిత వేసవి శిక్షణ శిభిరరము 13వ రోజు ఉదయం 8:00 నుంచి 8:45 యోగ, 8:45 నుంచి 9:30 డ్రాయింగ్ కాంపి టీషన్, 9:30 నుంచి 10:00 కథలు, పద్యాలు చెప్పడం, 10 నుంచి 10:10 వరకు విరామం, 10:10 నుంచి 11:00 వరకు పుస్తక పఠనం, 11:00 నుంచి 11:30 గంటల వరకు డ్యాన్స్ రమేష్ అకాడమి ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి.రమ, సహాయ గ్రంథాలయ అధికారి ఇంతియాజ్ అహ్మద్, కావేరి, ముత్యాలమ్మ ఉజ్జినేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. 55 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. సోమవారం సమ్మర్ క్యాంపులో రిసోర్స్ పర్సన్ ఎం.వెంకటేషప్ప, అనిల్, రమేష్, మహేష్, అలాగే విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



కొనసాగుతున్న సమ్మర్ క్యాంపు

# టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలకు 77 శాతం గైర్హాజరు

అనంతపురం న్యూటౌన్, మే 27 ప్రభాతవార్త

పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా మూడో రోజు జరిగిన పరీక్షకు 77 శాతం మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు డిఇఓ బి.విజయలక్ష్మి తెలిపారు. జిల్లా వ్యాప్తగా 45 సెంటర్లలో ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు జరిగిన పరీక్షకు 2132 మంది హాజరు కావాలసి ఉండగా అందులో 491(23 శాతం) మంది మాత్రమే హాజరై మిగిలిన 1641 (77శాతం) మంది గైర్హాజరయ్యారన్నారు. మొదటి రోజు పరీక్షకు 52 శాతం మంది, రెండో రోజు పరపీక్షకు 90 శాతం మంది, మూడో రోజు పరీక్షకు 77శాతం మంది విద్యార్థులు గైర్హాజర య్యారు. దీనిని బట్టి చూస్తే ఆయా పాఠశాల హెచ్ఎంలు, టీచర్లు ఫెయిల్ అయిన పిల్లలను పరీక్షలకు రాయడానికి పంపడానికి ఎంత నిర్లక్ష్యం వహి స్తున్నారు. అర్థం చేసుకోవచ్చు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పరీక్షలు రాయడానికి వెళ్లేలా శ్రద్ధ తీసుకోవాలని డిఇఓ సూచించారు.